## వెలుగుడు

* చిరుప్రయత్నానికి చేయూత నివ్వండి !

* వివేకాకు అభినందనలు !

జిల్లాలోని ప్రతి ఇంట్లో జమీన్‌రైతు పత్రికను చూడాలనే సంకల్పంతో చిరు ప్రయత్నం ఒకటి ప్రారంభించాము. చెప్పడానికి చిన్నదే కాని చేయడానికి పెద్దదిగా వుంది ఈ పని ! కేవలం సంకల్ప బలంతో మొదలు పెట్టిన యత్నమిది ; వనరులు తక్కువ, అవసరాలు ఎక్కువ. అయినా సాహసిస్తున్నాము.

తెలుగు పత్రికా లోకంలో ఇప్పటి వరకు ఎవరూ చేయని సాహసం ఇది. ఇంగ్లీషు భాషా పత్రికలు పోటీలు పడి ధరలు తగ్గించి పాఠకుల సంఖ్యను పెంచు కొంటున్నాయి. కాని తెలుగులో ఎవరూ ఆ ప్రయత్నము చేయలేదు. జమీన్‌రైతు వంటి చిన్న పత్రిక ఇందుకు పూనుకోవడం తెలవిడిచి సాము చేయడమేనని మాకు తెలుసు. కాని తెగించి ఏదో ఒక మార్పు లేకుంటే చిన్న పత్రికలు బ్రతకలేని పరిస్థితి ఏర్పడి

**డోలేంద్ర**

పోయింది. పత్రికా లోకంలో సాంకేతిక పరిజ్ఞానం, శాటిలైట్ సమాచార మార్పిడి ప్రక్రియలు, పంచ రంగుల అలంకరణలు ప్రారంభమైన తర్వాత పత్రిక నిర్వహణ కేవలం ఒక వ్యాపారంగా తప్ప, ఒక వ్యాపకంగా కొనసాగించే పరిస్థితి అదృశ్యమై పోయింది. కోట్లు క్రుమ్మరించి, లేటెస్ట్ కంప్యూటర్లు కొని, ఉపగ్రహంతో అనుసంధానం చేసి, కెమెరాతో తీసిన ఫోటో కంటె ఉత్తమ నాణ్యతతో ప్రింట్ చేసి, గంట క్రితం జరిగిన సంఘటననూ పాఠకుడికి అందించ గల్గే వేగంతో పనిచేస్తె తప్ప పత్రికలు పోటీ ప్రపంచంలో బ్రతకలేక పోతున్నాయి. పెద్ద పెద్ద దినపత్రికలే వేతకాక బోర్లపడి పోతున్నాయి. ఇంక జమీన్‌రైతు వంటి చిరుపత్రికల సంగతి ప్రత్యేకంగా చెప్పాలా?

పత్రికను పాఠకులకు కానుకగా ఇవ్వడమనే సాంప్రదాయం అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో చాలా ఏళ్ల క్రితమే అమలులోకి వచ్చింది. గొంటి పత్రికలుగా పిలువబడే స్థానిక పత్రికలు తమ జీవనం కోసం ఈ దారిలోనే నడుస్తున్నాయి. ఆ స్ఫూర్తితోనే ఇప్పుడు మేమీ ప్రయత్నం చేయడం. అమెరికా పరిస్థితులకు, ఇక్కడికి నక్కకు నాగలోకానికి వున్నంత తేడా వుంది. కాని ప్రయత్నించి చూడడంలో తప్పులేదు కదా !

జిల్లాలో కనీసం 10 లక్షల మంది పాఠకుల చేత జమీన్‌రైతును చదివింప చేయాలనేది లక్ష్యం. వినడానికి అసాధ్యంగా కన్పించే లక్ష్యం ఇది. కాని తొలి సంచికతోనే ఇంచు మించు రెండు లక్షల మంది పాఠకులకు చేరువ కాగలిగామని అంచనా. ఒక ఏడాది ప్రయత్నిస్తె ఆ లక్ష్యానికి చేరువ కాగలమనే విశ్వాసంతో ముందుకు నడుస్తున్నాం. మా ఈ చిరు ప్రయత్నానికి పాఠకుల చేయూత లభిస్తుందనే మా ఆశ.

* * *

మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి తనకు లభించిన పదవీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనే కృషి ప్రారంభించారు. వేకువన 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నెల్లూరు పురవీధులలో పౌర సౌకర్యాల కల్పనకు కాలికి బలపం కట్టుకొని తిరుగు తున్నారు. ఎప్పుడో చేసి వుండాల్సిన పని ఇది; స్వల్పంగా ట్రబుల్ అయినా; బండి మంచి దారిలోనే నడుస్తున్నది.

వివేకానంద రెడ్డి దురదృష్టం కౌన్సిల్‌లో కాంగ్రెస్ వాదుల నుంచే సహకారం లేదు. వర్గ దృక్పథంతో కొందరు అటంకాలు కల్పిస్తుంటే, తన వర్గం అసంతృప్తితో అలసత్వం వహిస్తూంది. మెజారిటీ లేకుండా, సహకారం లేకుండా, ప్రభుత్వ మద్దతు లేకుండా మునిసిపాలిటిని నడపడం కష్టమే. ప్రజల దగ్గరకు వెళ్లడానికి మాత్రం ఇవేవీ అడ్డంకులు కావు. ఈ తేడా ఇంత కాలానికి తెలిసి నట్టుంది.

జిల్లాలో కాంగ్రెస్‌కు మిగిలిన ఒకే ఒక పనిచేసే అవకాశం వున్న నాయకుడు వివేక. కావలి ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ వాదే కాని – నైవేద్యపుష్టికి మాత్రమే పనికి వస్తాడాయన. ఎమ్మెల్యేలు ఎంత ప్రయత్నించినా జనానికి అందుబాటులో వుండలేరు. వారి పదవి తీరు అది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి కాంట్రాక్టులు, బిల్లుల గోల తప్ప పార్టీ పట్టదు. మునిసిపల్ ఛైర్మన్ అయినా ప్రజల మధ్య తిరిగితే కాంగ్రెస్ కార్యకర్తలకు ఉపశమనంగా వుంటుంది.

వివేకానంద రెడ్డి ఉజ్వల భవిష్యత్ వున్న రాజకీయ వాది. అవినీతిని దరిచేరనివ్వని మనోనిబ్బరం, ఆయన అర్హత. కుటుంబ నేపథ్యం, విగ్రహపుష్టి అదనపు అనుకూలతలు. కొంచెం కష్టపడి పనిచేస్తె జిల్లాలో కాంగ్రెస్‌కు పెద్ద దిక్కు అవుతారు. అందుకు ఇది ప్రారంభం అని భావిద్దాం !

**In The Court of 2nd Additional District Judge, Nellore.**

O.P.No. 425/96

Jangam Chalapathi ... Claiment

Vs

Anniyappan and others ... Respondents

To
M/s. Sri Sairam Films,
Represented by B. Vijaya Kumar,
C/o. Jayaram Cool Drinks,
Trunk Road, Nellore.

**NOTICE**

పై చెప్పబడిన పిటీషనులో మీరు మూడవ రెస్పాండెంట్ అయినందున, మీ నోటీసు నిమిత్తమై పై చెప్పబడిన కేసును 19-11-96తేదికి కోర్టు వారు వాయిదా వేయడమైనది. ఆరోజు మీరు స్వయంగాగాని లేక మీ వకీలు ద్వారా గాని ఉదయం 10 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున పై దావాను తీర్మానించ బడును.

**K.B.S. మణి,**

పిటీషనరు తరపున న్యాయవాది

## శుభాకాంక్షలు



నెల్లూరు జిల్లా, మైపాడు స్వస్థానం ప్రస్తుతం బెంగుళూరులో స్థిరపడిన సౌమ్యుడు, విద్యాధికుడు, నారపరెడ్డి కోదండరామరెడ్డి గారి చిన్న కుమారుడు, ఇంగ్లాండులో ప్రఖ్యాత స్టాఫోర్డ్ ఆసుపత్రిలో ఇ.ఎన్.టి.లో రిజిస్ట్రార్‌గా వున్న నారపరెడ్డి విష్ణుస్వరూప్ రెడ్డి తమ్ముడు, చిరు వయస్సులోనే అమెరికన్ ఎయిర్‌లైన్స్ ప్రాజెక్ట్ మేనేజర్‌గా ఉన్నతిని పొందిన **నారపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,** *M.S. (Computers)* -- నెల్లూరు ఇ.ఎన్.టి. డాక్టర్ పూండ్ల శ్రీనివాసులు రెడ్డి గారి కుమార్తె **శాలిని** వివాహం అక్టోబర్ 24 తేది నెల్లూరు టిటిడిలో ఎంతో మంది ఆహూతులు, ఫ్రాన్స్ నుంచి కూడా వివాహాన్ని కన్నులారా వీక్షించేందుకు వచ్చిన వారి ఆశీర్వాదంతో వైభవంగా జరిగింది.

బెంగుళూరులో పేరెన్నిక గన్న విండ్సర్ మానర్ హోటల్‌లో షడ్రసోపేత విందిచ్చి సంతృప్తి పరిచిన కోదండ రామరెడ్డి గారికి,

వధూవరులకు మా శుభాకాంక్షలు.

— మిత్రులు

ADVT

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore